వేదుల చిన్న వేంకట చయనులు - నవ్య వీక్లి కథల పోటీలో


## విశేష బహుమతి రూ. 2,000 పొందిన కథ

అకస్మాత్తుగా గుమ్మంలో నర్మద కనిపించేటప్పటికి ఆశర్యపోయింది సరస్వతి. తేరుకున్నాక, ఎదురెళ్ళి నర్మద చేతిలో సామానూ అందుకుని లోపలికి తీసుకొచ్చింది. స్కూల్లో, కాలేజీలో ఒకర్నొకరు వదలకుండా కలిసి తిరగటం చూసిన వాళ్ళు 'జంట నదులు వస్తున్నాయిరోయ్...'అని ఏడిపించేవాళ్ళు. ప్రవహించే నదుల్లాగే, ఇద్దరూ కళకళలాడుతూ మంచి ఉత్సాహంగా వుండేవారు. ఎన్నిగంటలు మాట్లాడుకున్నా, కబుర్లకి లోటుండేది కాదు. అప్పుడే కాదు. . ఇప్పటికీ ఇద్దరూ కలుసుకుంటే ఆనందమే. కబుర్లాడుకోవటం సంతోషమే.

సరస్వతి ఇచ్చిన కాఫీ తాగి పది నిముషాలు గడిచింది. పొడి పొడిగా సమాధానాలు చెప్పటం, దిక్కులు చూట్టం తప్ప నర్మద స్థిమిత పడలేదు. నర్మద ఎక్కువగా మాట్లాడనందుకు కాదు. . . స్నేహితురాలి ముఖం బాగా తేడాగా వున్నందుకు కలవరపడింది సరస్వతి.

# చుక్కాని


**వి. రాజారామమోహనరావు**



వయసు పైబడుతున్న కొద్దీ, చాలా. . చాలా మూగగా మారిపోతారేమో.... యాభై ఏళ్ళు దాటిన స్త్రీ జీవితం, అదీ మగతోడు లేని జీవితం. గాలికి బీటపడే గాజు పొరలా... ఎన్నో విషయాలు చెప్పుకోలేక, అలా అని మనసులో నిభాయించుకోలేక. . నానా యాతనగా వుంటుంది.

అన్ని రకాలుగా ఆలోచించి, నర్మదే పెదవి విప్పుతుందేమోనని మరి కాసేపు ఎదురు చూసింది సరస్వతి. ఎంతసేపు ఎదురు చూసినా, నర్మద ఏం చెప్పకపోవటంతో చివరికి సరస్వతే అడిగింది. . "ఏం జరిగిందే అలా వున్నావు? అని.

"ఏం చెప్పను. . నా ఖర్మ. . ఇన్నాళ్ళకి ఈ తిప్పలొచ్చాయి. నువ్వే ఏదో పని చూసిపెట్టు. . . . ఎక్కడ ఏ చాకిరీ చెయ్యమంటే ఆ చాకిరీ చేస్తాను. . . కానీ నన్ను తిరిగి



ఇంటికి వెళ్ళమనకు. నీ దగ్గరే వుంటాను. . . . ఏమైనా ఇబ్బందైతే నిర్మొహమాటంగా చెప్పు. . " అంది నర్మద తలొంచుకుని.

అన్నేళ్ళు తమ స్నేహంలో నర్మద అలా తల వంచుకోవటం సర్వస్వతికి బాధ కలిగించింది. మనసు బాగా దెబ్బతిని నర్మద వచ్చిందని అర్థమైంది.

"ఈ వయసులో నువ్వెక్కడా ఏ చాకిరీ చెయ్యక్కర్లేదు. నాతోటే హాయిగా వుండు.. పిచ్చి పిచ్చి ఆలోచనలు మానేసి స్థిమితపడు.. " అంది సర్వస్వతి కొద్దిగా నవ్వుతూ.

తలెత్తి చూసింది నర్మద. పూర్తిగా వికసించిన పువ్వులా కాక పోయినా, కొద్దిగా విచ్చుకున్న మొగ్గలా నవ్వింది సరస్వతితో కలిసి. భోజనాలు చేసి ఇద్దరూ పక్కమీద వారిగారు. ఇన్నేళ్ళల్లో ఎప్పుడూ లేదు, స్నేహితులిద్దరూ అంత మౌనంగా గడపటం. మరోసారి అడిగితే నర్మద బాధ పడుతుందేమోనని సర్వస్వతి... జరిగింది ఎలా చెప్పుకోవాలో తెలియక నర్మదా మౌనంగా వుండిపోయారు.

ఇంట్లో సందడే లేదు. సరస్వతి కూతురు సుధ ఆఫీసు పని మీద బొంబాయి వెళ్ళింది. సుధ కొడుకు స్కూలు కెళ్ళాడు. సరస్వతికి వాళ్ళిద్దరే.... భర్తపోయి పదేళ్ళయింది.

సరస్వతి భర్త పోయిన ఏడాదికే నర్మద భర్త కేన్సర్‌తో పోయాడు. అప్పటికి, వాళ్ళ అబ్బాయి కార్తీక్ ఇంజనీరింగ్ ఫైనలియర్‌లో వున్నాడు.

సరస్వతి, నర్మద పరస్పరం ధైర్యంగా తోడుగా తమ తమ సంసారాల్ని తీర్చిదిద్దుకున్నారు. తీవ్రమైన డబ్బు ఇబ్బందులు, బైట రకరకాల ఒత్తిళ్ళు, ప్రలోభాలు తట్టుకుని పిల్లలకోసం ఎంతగానో శ్రమపడ్డారు.

సుధ ఎం.టెక్ పూర్తి చేసింది. మంచి ఉద్యోగం. కార్తీక్ ఇంజనీరింగ్ పూర్తి అవగానే ఉద్యోగంలో చేరాడు. సుధ కార్తీక్ కన్నా రెండేళ్ళు పెద్దది.

ముందు సుధ పెళ్ళే జరిగింది. బాబు పుట్టాక, ఓ యేడాది కలిసున్నారు. ఆ తర్వాత భార్యాభర్తలిద్దరూ కోర్టు ద్వారా విడాకులు తీసుకున్నారు.

కార్తీక్, తన స్నేహితురాలు లక్ష్మిని ఇష్టపడి పెళ్ళి చేసుకున్నాడు. నర్మద ఒప్పుకున్న సంబంధమే. కోడలు వచ్చాక ఎలా వుంటుందోనని కొంచెం భయపడింది నర్మద. తన భయాన్ని సరస్వతిక్కూడా చెప్పింది. నర్మద భయపడినంతగా ఏమీ జరగలేదు. కాకపోతే కోడలు వచ్చాక, తను కోరుకున్న ముచ్చట్లేం తీర లేదు.

తను చదువుకున్నా, ఉద్యోగం చెయ్యాలని నర్మద ఎప్పుడూ అనుకోలేదు. గృహిణిగానే సంతృప్తి పొందింది. కోడలి ద్వారా అదే ఆశించింది. లక్ష్మి తనకి తోడుగా ఇంట్లోనే వుండి కూతురులేని లోటు తీరుస్తుందనుకుంది.

కానీ లక్ష్మికి, కార్తీక్‌కి ఉద్యోగం ఒత్తిడి. రోజుకి పదహారు గంటలు బైటే... భోజనానికి వస్తే వస్తారు. లేకపోతే లేదు.

శని, ఆదివారాలు శెలవే అయినా, ఎప్పుడూ ఏదో తిరుగుడే. విపరీతంగా స్నేహితులు. . . పార్టీలు. కార్తీక్, లక్ష్మికి ఒక్కత్తే ఆడపిల్ల. ఏదో అదృష్టవశాత్తు పుట్టింది తప్ప, లేకపోతే పిల్లల్ని కనే తీరుబడి కూడా వీళ్ళకి లేదన్నది నర్మద అభిప్రాయం.

ఎంత సర్దుకున్నా, నర్మదకి కష్టంగానే వుంటోంది. వారంలో శెలవున్న ఆ రెండు రోజులైనా ఆ పసిదానితో గడపలేరా. . . ఇలా అయితే తల్లీతండ్రీ అన్న అనుబంధం ఏముంటుంది?. . . అన్నది నర్మద ప్రధానమైన అసంతృప్తి.

ఎన్నాళ్ళు గడిచినా, కోడుకు కోడల్లో మార్పు లేదు సరికదా, ఈ మధ్య ఇంట్లోనే పార్టీలు మొదలయ్యాయి.

పిచ్చి పిచ్చి తిరుగుళ్ళు. . . . శాఖాహారం తప్ప మరొకటి ఎరుగని నర్మదకి అవన్నీ ఇంట్లో చూట్టం, గిన్నెలన్నీ కలిసిపోవటం నానా బాధగా వుంది. ఆడ, మగా తేడాలేని వాళ్ళ మాటలు, పద్ధతులు కంపరంగా వుంటున్నాయి. వీటన్నింటికన్నా, ఈ విచ్చలవిడితనంవల్ల కొడుకు కాపురం ఏమౌతుందో, పసిపిల్ల మనవరాలి భవిష్యత్తు ఏమౌతుందోనన్న ఆరాటం ఎక్కువైంది. ఆ ఆరాటం నర్మదని నిలవనివ్వలేదు. ఓ పెద్ద భూతంలా ఆవహించింది. తట్టుకోలేని ఆవేశంతో కొడుకు కోడలితో గొడవ పడింది.

ఓ దేవాలయంలా చూసుకున్న తన ఇంట్లో ఇవన్నీ మానేయమంది. మాటా, మాటా పెరిగి, నర్మదైనా, లేకపోతే, కార్తీక్, లక్ష్మీ వాళ్ళైనా వేరే ఇంట్లో కాపురం పెట్టుకునే వరకు వెళ్ళింది వ్యవహారం.

'తన జీవితం ఆ ఇల్లు .... ఆ ఇంట్లోంచి వెళ్ళిపోవటమా? బతుకు ఇందుకేనా. . కార్తీకే సర్వస్వం అనుకుని జీవించింది ఇందుకేనా. . . ఇన్నాళ్ళ శ్రమకి, మరో జీవితం లేకుండా అల్లుకున్న అనుబంధానికి ఫలితం ఇదా. . . తన కోసం వాళ్ళు ఏమీ చెయ్యరా.. ' ఆ ఉక్కిరి బిక్కిరి తట్టుకోలేక. . . ఉక్రోషం భరించలేక.. పారిపోయి వచ్చేసింది నర్మద.

***

మర్నాటి సాయంత్రానికి, ఒక్కొక్క మాటే కూడదీసుకుని, ఏం జరిగిందో, ఎందుకు తను అలా వచ్చేసిందో సరస్వతికి చెప్పింది నర్మద. శ్రద్ధగా వింది సరస్వతి.

తల్లిని కంటికి రెప్పలా జాగ్రత్తగా చూసుకునే తత్వం కార్తీక్‌ది. లక్ష్మిదీ తొందరపడే స్వభావం కాదు. . . మరెందుకిలా జరుగుతోందో. . ఈనాటి రకరకాల మార్పుల్లో . . ఏ క్షణం ఏం జరిగినా ఆశ్చర్యం లేదు. సరస్వతి తొందరపడలేదు. నర్మదకి ఉపశమనంగా ఏవో రెండు మాటలు చెప్పింది.


అదే రోజు రాత్రి సరస్వతికి ఫోన్ చేశాడు కార్తీక్. తల్లి క్షేమంగా వుందని తెలుసుకున్నాక...

"ఆంటీ. . . మీకు తెలియని విషయం కాదు.. . మేం ఎటువంటి పోటీ జీవితంలో బతుకుతున్నామో మీకు ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. చుట్టూ వున్న నలుగురితో కలిసి మెలిసి బతక్కపోతే మాకు సర్వైవల్ లేదు. ఎప్పుడో, ఏదో ప్రమాదం వస్తుందని, ఇప్పుడే జీవితం లేకుండా చేసుకోలేం. . . పోనీ అమ్మ చెప్పినట్టే ఇవన్నీ ఇంటి బైటే చూసుకోవాలంటే రకరకాల ఇబ్బందులు.... ముఖ్యంగా ఆ ఖర్చు భరించలేం. నా కెరియర్, లక్ష్మి కెరియర్ ఏ స్థాయిలో వుందో మాకే సరిగ్గా అర్థం కావటం లేదు. కొన్నాళ్ళైనా, ఇవన్నీ. . . ఈ రకంగా తప్పవు ఆంటీ. . . అమ్మకి వీలున్నంత వరకు చికాకు కలగకుండా నేను, లక్ష్మి పూర్తి ప్రయత్నం చేస్తాం. . . మీరు మా గురించి ఆలోచించినట్టే, మేం మా

అమ్మాయి గురించి ఆలోచిస్తున్నాం... ఉన్న ఒక్క కూతురు బ్రైట్ ఫ్యూచర్ కోసమైనా మాకిది తప్పదు. అమ్మ మీ దగ్గర ఉందంటే గొప్ప ధైర్యం... అంతా మీదే భారం'' అన్నాడు.

ఇవన్నీ ఇప్పుడే నర్మదకి చెప్పటం అనవసరం అనిపించింది సరస్వతికి. వ్యక్తిపరంగా అందరూ కర్తే అనిపించే చిత్రమైన కాలం.

నర్మద ఆలోచన ఎలా సాగుతూ వుంటుందో సరస్వతికి తెలుసు. ఖాళీగా కూచుని తింటున్నానని... ఎంత కాలం ఇలా అని... అదే ధోరణిలో ఆలోచిస్తూంటుంది. అందుకే నర్మదతో...



## వీళ్లనేం చేద్దాం

ఆడదానికి మాత్రమే
పాతివ్రత్యపు కథలు చెప్పే సంఘం
మనదని సంతోషించే వాళ్ళు
రాళ్ళనీ గుళ్ళనీ నమ్మి
సాటి మనిషిని నమ్మలేని సంఘం
మనదని గాలిలో దీపం పెట్టేవాళ్ళు
మొగుడు ఎంత వెధవయినా
వాడి శరీరాన్ని ఆప్యాయంగా మోసే
పతివ్రతామ తల్లులున్న సంఘం
మనదని గర్వించే వాళ్ళు
ఆడదాని నగ్నత్వాన్ని
కమర్షియలైజ్ చేస్తున్న సంఘం
మనదని టెండర్లు సిద్ధం చేసుకునే వాళ్ళు
మగవాడి శీలానికి
జాతీయ అంతర్జాతీయ పర్మిట్లిచ్చిన సంఘం
మనదని విరుచుకుపడే వాళ్ళు
బహుశా ఇలాంటి దగుల్బాజీ వెధవలకి
స్నేహానికి, ప్రేమకు అర్థం తెలీదు
స్నేహమంటే ప్రేమనీ
ప్రేమంటే కామమనీ
బల్ల గుద్ది మరీ వాదిస్తారు
కాదు కూడదని అన్నారో
కత్తులూ దూస్తారు యాసిడ్ దాడులూ
చేస్తారు
వీళ్ళనేం చేద్దాం?

-టి.పద్మపాణి

సెల్: 99858 52225

''ఊరికే ఆలోచించి మనసు పాడుచేసుకోకు. కొన్నింటికి కాలమే దారి చూపిస్తుంది. నా మీద భారంగా వున్నానని అస్సలు అనుకోకు. మనకి డబ్బుకేం ఇబ్బంది లేదు. నా పెన్షన్ అస్సలు ఖర్చు కావటం లేదు. సుధకి చాలా మంచి జీతం వస్తోంది. నీకు కార్తీక్ ఎంతో, సుధా అంతే... తెలిసిందా...'' అని ఒకటికి రెండుసార్లు చెప్పింది.

సరస్వతి మరింతగా ధైర్యం చెప్పాక...'సమస్యలు లేని జీవితం ఎవరికి వుంటుందిలే..' అని కొంత వరకూ సమాధాన పడింది నర్మద. తనకి అంత ధైర్యం చెపుతున్న సర్వస్వతికీ... మనవడికి ఇంత చిన్న వయసులోనే తండ్రి ప్రేమ దూరమైందని... సుధ జీవితం ఎలా అనే దిగులుంది.

మర్నాడు రాత్రి వీధి తలుపు తడుతున్న చప్పుడైతే ముందుగా నర్మదకే మెలకువ వచ్చింది.

సుధ పిలుస్తోంది... లేచి వెళ్ళి తలుపు తీసింది.

''ఆంటీ బావున్నారా'' అని పలకరించి, వెనక్కి తిరిగి...''రా.. రవీ'' అంది. అతనెవరో నర్మదకి తెలియని వ్యక్తి.

''ఆంటీ... ఇతను రవి... నా కొలీగ్... మీరు వెళ్ళి పడుకోండి... తలుపులు నేను వేసేస్తా...'' అంది.

నర్మద ఇంకా హాల్లో ఉండగానే... వాళ్ళిద్దరూ కలిసి సామానుతో సుధ గదిలోకి వెళ్ళిపోయారు.

నర్మదకి అంతా అయోమయంగా వుంది. 'సరస్వతిని నిద్రలేపి చెప్పాలా..' అని అనుకుంటుండగానే, సరస్వతే హాల్లోకి వచ్చింది.

''సుధా... రవీ వచ్చినట్టున్నాడే..'' అంది.

అవునన్నట్టు తలూపింది నర్మద.

***

రాత్రి పగలు తేడా లేకుండా... ఏ సంకోచం లేకుండా... సుధా, రవి గదిలో చాలా స్వతంత్రంగా గడుపుతున్నారు. సరస్వతి ఏమీ అనటం లేదు. ఎందుకో అర్థం కాలేదు నర్మదకి.

'చూస్తూ ఎలా ఊరుకుంటోంది... ఎలా తట్టుకుంటోంది చుట్టుపక్కల నలుగురు నానా రకాలుగా అనరా? తనింటి సమస్యకన్నా ఇది ఇంకా తీవ్రంగా వుంది. సరస్వతి ఏదైనా అంటే సుధ ఎదురు తిరిగిందా? ... లేదా తనలాగే... ఇష్టం లేకపోతే ఇంట్లోంచి వేరే వెళ్ళి పొమ్మందా?'

అంతే... ఇక తట్టుకోలేక పోయింది నర్మద.

''ఏమే... నిన్నూ ఇల్లొదిలేసి వెళ్ళిపొమ్మందా సుధ...'' అనడిగింది. ముందు అర్థం కాలేదు సరస్వతికి. అర్థమయ్యాక..'లేదన్నట్టు'.. తలూపుతూ చిన్నగా నవ్వింది.

నవ్వినా, సరస్వతికి సమస్య తీవ్రత తెలుసు. తమలాంటి తల్లులకి, పిల్లలు ఆ మాట అంటే ఎంత నరకమో తెలుసు. నర్మద మనసు ఎంతగా విలవిలలాడుతోందో తెలుసు... పిల్లలకి తమ విలువ ఇంతేనా అన్న చిన్న తనం ముసలి మనసులు తట్టుకోవటం చాలా కష్టం.

''లేదు నర్మదా... అలాంటిదేం లేదు. సుధ, రవి ఒకరంటే ఒకరు ఇష్టపడుతున్నారు. పెళ్ళి సంగతి ఏమిటని అడిగాను. దానికి సుధ చెప్పిన సమాధానం....

'ఇప్పుడే పెళ్ళి విషయం నేనేం చెప్పలేను. పెళ్ళి మీద, మొగుడు మీద నమ్మకం లేకుండా చేశాడు నా మాజీ భర్త గారు... అలా అని నాలోకి నేను ముడుచుకుపోలేను. రవి మీద పూర్తి నమ్మకం కుదరాలి.. ముఖ్యంగా బాబు విషయంలో... అందుకే మమ్మల్ని కొన్నాళ్ళు ఇలా వదిలేయి...'

''చిన్న పిల్ల... అది అలా అంటే మాత్రం నువ్వు వదిలేస్తావా... రేపు అతనితో కూడా చెడితే దాని బతుకేమవుతుందో ఆలోచించావా?'' అంది నర్మద బాధగా.

''ఏమవుతుందో చెప్పలేను. కానీ ఈ పరిస్థితుల్లో అది చెప్పినట్టు వినటమే మంచిదనిపించింది. కాదని ఏం చెయ్యను. బలవంతంగా పెళ్ళి చెయ్యనా? ఇంట్లోంచి పంపించెయ్యనా? ఎవరి కోసం... దేని కోసం... నలుగురు ఏదో అనుకుంటారనా... నీతి కాదనా... వాటికన్నా, తల్లిగా నాకు నా మనసే ముఖ్యం... సుధ జీవితమే ముఖ్యం.

ఈ తరం పిల్లల సమస్యలకి, మనం ఎదుర్కొంటున్న సమస్యలకి చాలా తేడా వుంది నర్మదా... ఓ నియమం, ఓ కట్టుబాటు మనల్ని నడిపించాయి... దారి చూపించాయి... వీళ్ళ చుట్టూ అంతా గందరగోళమే.... అవసరాలు తప్ప వీళ్ళకేం తెలియటం లేదు. చుట్టూ వున్న పరిస్థితులతోటే కాదు, సమయంతోటి, నిస్సత్తువతోటి, ఒత్తిడితోటి... వాళ్ళ జీవితాలతో వాళ్ళకే పోటీ...'' అంది సరస్వతి దిగులుగా...

''నువ్వన్నది నిజమే సరస్వతి... అయినా, ఇంట్లోనే.. వాళ్ళిద్దర్నీ ఇలా..' తన మాట తనే పూర్తి చెయ్యలేకపోయింది నర్మద.

''నర్మదా... ఇంట్లో ఆంక్షలు పెడతాను... బైటికి వెడతారు... మరో పది రకాల సమస్యల్లోకి సుధని నేనే పంపినట్టు... ఎవరో ఒకళ్ళం సర్దుకోవాలి... ఏది మంచిదో చూసుకోవాలి...' సుధే నాకు అన్నింటికన్నా ముఖ్యం. అందుకే ఇబ్బంది పడటం లేదు.

నర్మదా... మనం మన పిల్లల్ని అంటిపెట్టుకుని గుండెల్లో దాచుకోవటం ఇప్పుడు మరీ అవసరం అని నా ఉద్దేశం. లేకపోతే వాళ్ళు ఒంటరివాళ్ళైపోతే... ఈ కొత్త రకం సమస్యలు వాళ్ళని మింగేస్తాయి...''

నిజమే అనిపించింది నర్మదకి. ఈ పిల్లల కోసమేకదా... వాళ్ళకే కష్టం రాకూడదనేగా... తామిద్దరూ వేరే జీవితం లేకుండా చేసుకున్నది. వాళ్ళ చిన్నప్పట్నించీ ఎన్ని భరించలేదు. వాటికన్నా ఎక్కువ కాదు ఇప్పటి ఈ ఇబ్బందులు... ఎటొచ్చీ ఏదో అడ్డుపొర... ఆలోచనలతో.. నేను.. అన్న చిక్కుముడి..

అంతవరకూ తనలో ఏదో పెద్ద బరువులా వున్నది విడిపోతూ వచ్చింది నర్మదకి.

ఇంటికి తిరుగు ప్రయాణం చాలా ప్రశాంతంగా చెయ్యగలను అనుకుంది.

★

ఫోన్ 9394738805